జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 3 - సంచిక: 306 | 1 జులై 2025 | మంగళవారం | 4 పేజీలు




# కోరుట్ల టూ నిజామాబాద్

## గంగాస్థాన్ కేంద్రంగా సాగుతున్న ఇసుక దందా..!

(జగదీష్ టేక్మాల్, ఇదీ సంగతి)

ఇసుక రవాణా తీవ్ర ఆర్థిక భారం కావడంతో ఇసుక ధర అనూహ్యంగా పెరుగుతుంది. అందుకే సామాన్యులకు ఇసుక అందుబాటులో లేకుండా పోయింది. నయా పైసా పెట్టుబడి లేకుండా భారీ ఆదాయం సమకూర్చేది ఒక్క ఇసుక దందా మాత్రమే ! అందుకే అక్రమ దందాల్లో ఆరి తేరిన వారంతా ఇప్పుడు ఇసుక అక్రమ రవాణా దందాలో కింగ్‌లుగా చెలామణి అవుతున్నారు. నిజామాబాద్ నగరంలోని గంగాస్థాన్ ప్రాంతానికి చెందిన ఓ ముఠా ఇప్పుడు ఆయా ప్రాంతాల నుంచి నాన్ పర్మిట్ ఇసుకను యథేచ్ఛగా జిల్లాకు తరలిస్తోంది. వర్షా కాలం మొదలు కావడంతో డిమాండ్ మేరకు ఇసుక అందుబాటులో ఉండేలా భారీగా డంప్ చేసుకుంటున్నారు. వర్షాలు పడితే చెరువులు వాగుల్లో ఇసుక లభ్యత తగ్గిపోతుంది. అందులోనూ ఇసుక రవాణా క్లిష్టంగా మారుతుంది. అందుకే అక్రమార్కులు ముందు జాగ్రత్తగా ఇసుక తరలింపు ప్రక్రియను జోరుగా చేస్తున్నారు. గంగాస్థాన్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి కోరుట్ల, మెట్పల్లి మధ్య ఉండే కథలాపూర్ నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక పగటి పూట తరలించి సమీప ప్రాంతాలో డంప్ చేసి తెల్లవారు జామున డంప్ లనుంచి నేరుగా గిరాకీ ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నారు. పది రోజుల క్రితం ఈ దందా మొదలయింది. దాదాపు 20 టిప్పర్లు, లారీలు ఆయా డంప్‌ల నుంచి ఇసుకను నిజామాబాద్ నగరానికి తరలిస్తున్నాయి. గ్రామాభివృద్ధి కమిటీల సంఘీభావంతో వాగులో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. అక్కడి నుంచి ట్రాక్టర్‌ల మీదుగా ఇసుకను కమ్మర్‌పల్లి ప్రాంతంలో ఓ దాబా హెూటల్ సమీపంలో తరలిస్తున్నారు. అక్కడి డంప్ అవుతున్న ఇసుకను టిప్పర్లతో తెల్లవారు మూడు నుంచి నిజామాబాదు నగరానికి తరలిస్తున్నారు. కోరుట్ల నుంచి నిజామాబాద్ దాక సాగె ఇసుక రవాణా సవ్యంగా సాగడానికి భారీగానే వ్యయం అవుతుంది. రవాణా ఖర్చులే తడిసి మోపెడు అవుతుండడం వల్లే ఇసుక ధర యథేచ్ఛగా పెరిగిపోయింది. దారి పొడుగునా ఆయా పోలీసు స్టేషన్‌లను దాటుకొని రావడానికి ఒక్కో టిప్పర్‌కు అయిదు వేల రూపాయలు ముట్టజెప్పాల్సి వస్తుంది. గంగాస్థాన్ గ్యాంగ్ రోజు 20 నుంచి 25 టిప్పర్ల నిజామాబాద్ నగరానికి తెస్తున్నారు. గంగాస్టాన్ ఫేస్-2 శివారులోనూ ఇసుక నిల్వలు చేసి పెడుతున్నారు. 0009, 8838,7710 ,8188 ,1945 2799 నెంబర్‌లున్న వాహనాలలో యథేచ్ఛగా ఇసుక తరలిస్తున్నారని కొందరు అజ్ఞాత వ్యక్తులు సమాచారం. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్న ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదు.

# బాబ్లీ గేట్లు తెరిచిన అధికారులు

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

తెలంగాణ సరిహద్దులోని మహారాష్ట్ర బాబ్లీ ప్రాజెక్టు గేట్లను నేడు రెండు రాష్ట్రాల అధికారులు తెరిచారు. సుప్రీం తీర్పు ప్రకారం ప్రతి సంవత్సరం జూలై1వ తేదీన గేట్లను ఎత్తుతారు. గేట్ల ద్వారా వరద నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. ఈ వరద ఎస్సారెస్పీ ప్రాజెక్టు లోకి చేరనుంది. దీంతో గోదావరి పరివాహ ప్రజలను ముందస్తు జాగ్రత్తగాఅధికారులు అప్రమత్తం చేశారు. తిరిగి గేట్లను అక్టోబర్ 28న మూసివేస్తారు.

